## విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు

హాలియా: విద్యార్థులకు కంటి పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

హాలియా, ఆగస్టు 27 : హాలియా జడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళ వారం ఆర్‌బీఎస్‌కే మెడికల్ టీం ఆధ్వర్యంలో కంటి వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో 200 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించగా 11 మంది విద్యార్థులు తమకు కంటి సమస్యలు ఉన్నట్లు చెప్పారు. వీరికి తదుపరి పరీక్షలు చేసి ఉచితంగా మందులు, కంటి అద్దాలు ఇచ్చేందుకు నల్లగొండకు తీసుకెళ్లారు. కార్యక్రమంలో హెచ్‌ఎం గుండా కృష్ణమూర్తి, డాక్టర్ రాంబాబు, ప్రకాశ్, సునిత, లలిత ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గంజాయిని నిర్మూలించాలి

దామరచర్ల : ర్యాలీ నిర్వహిస్తున్న మహిళా సంఘాలు

దామరచర్ల, ఆగస్టు 27 : గంజాయి యువతను పెడదారి పట్టి కుటుంబాలను కూల్చివేస్తుందని ఏపీఎం దిలీప్ కుమార్ అన్నారు. గంజాయికి వ్యతిరేకంగా మండలకేంద్రంలో మహిళా సమాఖ్య కార్యాలయం నుంచి బస్టాండ్ వరకు మహిళా సంఘాలతో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి వల్ల యువత నిర్వీర్యం అవుతుందన్నారు. గంజాయి వాడకంపై సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజే యాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ సురేందర్‌సింగ్, సీసీలు పల్లాశ్రీను, శంకర్, మాధవి, కవిత, సంధ్య. సీతామహాలక్ష్మి, నాగమణి, నగేశ్, రమణ పాల్గొన్నారు.

## ఘనంగా సుదర్శన హోమం

గోపలాయపల్లి గుట్టపై సుదర్శన హోమం నిర్వహిస్తున్న అర్చకులు

నార్కట్‌పల్లి, ఆగస్టు 27 : మండలంలోని గోపలాయపల్లి శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి ఆలయంలో మం గళవారం సుదర్శన హోమాన్ని నిర్వహించారు. ఈ హోమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ అనువంశిక చైర్మన్ కోమటిరెడ్డి మోహన్ రెడ్డి అన్ని వసతులు కల్పించారు.

### ఘనంగా ఎల్లమ్మకు బోనాలు

నార్కట్‌పల్లి, ఆగస్టు 27: స్థానిక పట్టణ కేంద్రంలో నాయీబ్రాహ్మణులు మంగళవారం ఎల్లమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. మహిళలు డప్పు చప్పుళ్లతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజ్ఞాపురం శ్రీను, చెన్నారపు సత్తయ్య, రాములు, మారయ్య, శివశంకర్, గడ్డం శివరాం, వెంకన్న, రాజు, గణేశ్ పాల్గొన్నారు.

## బోనాలు శాంతియుతంగా జరుపుకోవాలి

- మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకట్‌రెడ్డి

మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకట్‌రెడ్డి

చిట్యాల, ఆగస్టు 27 : చిట్యాల పట్టణంలో ఈ నెల 29న నిర్వహించే బోనాల పండుగను ప్రజ లు శాంతియుతంగా జరుపుకోవాలని మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకట్‌రెడ్డి కోరారు. మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన పాలకవర్గ సభ్యులు, పట్టణ ప్రముఖులతో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశం ఆయన మాట్లాడారు. పట్టణ ప్రజలు బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని సూచించారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, కౌన్సిలర్లు కోనేటి కృష్ణ, బెల్లి సత్తయ్య, రెముడాల లింగస్వామి, నాయకులు పోకల దేవదాసు, జమాండ్ల శ్రీనివాస్‌రెడ్డి, పందిరి రమేష్, రుద్రవరం యాదయ్య, షుకూర్, నారబోయిన శ్రీనివాస్, జిట్ట చంద్రకాంత్, చొల్లేటి శ్రీకాంత్, వివిధ కుల వృత్తుల వారు పాల్గొన్నారు.

**బహిరంగ ప్రకటన**
ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా, Devarkonda కి చెందిన S. Raja Ravi Kishore S/o S. Janardhan Raju, aged 44 years, Occ: Business, R/o H.No.20-301/1/9, Sainagar Colony, Devarkonda proper, Nalgonda Dist. **Applicant / Borrower,** Sarikonda Janardhan Raju S/o Narsimha Raju, aged 76 years, Occ: Rtd. Employee, R/o H.No. 20-301/1/9, Sainagar Colony, Devarkonda proper, Nalgonda Dist., **Co-Applicant / Property holder** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కులుగాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 వారు షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.
**SCHEDULE OF THE PROPERTY:**
All that the part and parcel of open house plot No.48 total extent 186.66 Sq.yards, (156.077Sq.mts) in Sy.No. 658, 659 block no.20, situated within the limits of Devarkonda Municipality, Nalgonda Dist., **Bounded by: East:** plot no.50, **West:** 18ft wide internal road, **North:** plot no.47, **South:** 25ft wide internal road.
**K. CHANDRA MOULI,** B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

### 'పేదలకు సేవ చేయడంలో లయన్స్‌క్లబ్ ముందంజ'

శాలిగౌరారం, ఆగస్టు 27: గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు సేవ చేయడంలో లయన్స్‌క్లబ్ సేవలు ముందంజలో ఉంటుందని రాష్ట్ర మల్టీపుల్ కౌన్సిల్ ఫాస్ట్ చైర్మన్ తీగల రామ్మోహన్‌రావు అన్నారు. శాలిగౌరారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం సూర్యాపేట లయన్స్ దవాఖాన సహకారంతో డాక్టర్ యానాల మోహన్‌రెడ్డి సతీమణి శకుంతల జ్ఞాపకార్థం కంటి వైద్య శిబిరం, జోన్ చైర్మన్ ఉప్పల వెంకటరమణ తండ్రి బాలనర్సయ్య జ్ఞాపకార్థం గర్భిణులకు పౌష్టికాహారం, దవాఖానకు ఈసీజీ మిషన్ అందజేశారు. అలాగే వీధి వ్యాపారులకు గొడుగుల పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ జిల్లా 2వ గవర్నర్ కేవీ ప్రసాద్, జిల్లా క్యాబినెట్ పాస్ట్ కోశాధికారి దుబ్బాక వెంకట్‌రెడ్డి, క్లబ్ అధ్యక్షుడు డెంకెల సత్యనారాయణ, ఫాస్ట్ జోన్ చైర్మన్లు శ్రీనివాస్, ఎర్ర శంభులింగారెడ్డి, అంజిరెడ్డి, చార్టర్ ప్రెసిడెంట్ బుడిగె శ్రీనివాస్, చామల మహేందర్‌రెడ్డి, మారోజు వెంకటాచారి, వడ్లకొండ భిక్షం, దునక వెంకన్న పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**డాక్యుమెంట్స్ పోయినవి**
★సిలువేరు సాయితేజ, S/o. జ్ఞానేశ్వరగిరి, R/o. నార్కట్‌పల్లి గ్రామము & మండలం, నల్లగొండ జిల్లా. నాకు సంబంధించిన రిజిస్టర్డ్ సేల్ డీడ్ ఒరిజినల్ డాక్యుమెంట్ నెం. 4226/1994, 34/2007 మరియు 1552/2007, SRO నల్లగొండ గలవి నేను బైక్ పై నార్కట్‌పల్లి ప్రయాణిస్తుండగా పోయినవి. దొరికినావారు సంప్ర : 9848083954

**INDUSIND BANK LTD.**
**COMMERCIAL VEHICLE FOR SALE**
1). BAJAJ MAXIMA C BS6, TS29TB8052, MODEL :2023.
2). PIAGGIO APE AUTO CLS BS6, TS29TB3781, MODEL :2022.
3). PIAGGIO APE AUTO CLS BS6, TS29TB7837, MODEL :2023.
Cell: 7337351819
D.No.797, 1st Floor, Bharath Reddy complex Opp :MRO Office, Main Road, Kodad-508206

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059
మిర్యాలగూడ : 9182777059

# ఎమ్మెల్సీ కవితకు బెయిల్‌పై సంబురాలు

- పటాకులు కాల్చి, స్వీట్లు పంచిన బీఆర్ఎస్ శ్రేణులు

నల్లగొండ: క్లాక్ టవర్ సెంటర్‌లో సంబురాలు జరుపుకుంటున్న బీఆర్ఎస్ శ్రేణులు

నల్లగొండ, ఆగస్టు 27: ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు సుప్రీం కోర్టు బెయిల్ ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లాలోని పలు మండలాల్లో సంబురాలు జరుపుకున్నారు. నల్లగొండ క్లాక్ టవర్ సెంటర్‌లో పటాకులు కాల్చి స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా జాగృతి జిల్లా అధ్యక్షుడు, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు బోనగిరి దేవేందర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరించి అక్రమంగా ఎమ్మెల్సీ కవితను జైల్లో పెడితే అత్యున్నత న్యాయ స్థానం పరిశీలించి బెయిల్ ఇవ్వడం పట్ల న్యాయవ్యవస్థపై ప్రజలకు విశ్వాసం పెరిగిందని అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ జమాల్ ఖాద్రీ, బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మరబోయిన నాగార్జున, మల్లిక పాల్గొన్నారు.

**మిర్యాలగూడలో..**

మిర్యాలగూడ: పట్టణంలోని బీఆర్ఎస్ శ్రేణులు పటాకులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ రాజకీయ కుట్రలో భాగంగా తెలంగాణ సాధన కోసం పోరాటాలు చేసిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై కుట్రలు చేసి అన్యాయంగా జైలులో పెట్టారని ఆరోపించారు. త్వరలో కవిత నిర్దోషిలా బయటకు వస్తుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అన్నభీమోజు నాగార్జునచారి, ఏఎంసీ మాజీ చైర్మన్ ధనావత్ చిట్టిబాబునాయక్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎండీ ఇలియాస్‌ఖాన్, నాయకులు పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, గుండెబోయిన చందుయాదవ్, అయిల వెంకన్న, తిరుమలగిరి వజ్రం, రమావత్ చంటి, భీమ్లానాయక్, ఆసిమ్, యరమల్ల దినేశ్, రమావత్ వినోద్‌నాయక్, సైదానాయక్, గంగుల భిక్షం, షేక్ ఫయాజ్, శ్రీను, ఆంజనేయులు, మోహన్‌రావు, రేపాల అనంతరెడ్డి, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

**గుర్రంపోడ్‌లో..**

గుర్రంపోడ్ : మండల కేంద్రంలో పటాకులు కాల్చి, స్వీట్లను పంచి పెట్టారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పాశం గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్‌ను రాజకీయంగా ఎదుర్కొలేక ఎమ్మెల్సీ కవితను అక్రమంగా అరెస్ట్ చేశారని అన్నారు. వేముల యాదయ్య, కునూరు సైదిరెడ్డి, మల్లోజు నాగార్జునచారి, షేక్ ఇస్మాయిల్, మల్లోజు శ్రీనివాసాచారి, మేక రఘుపతిరెడ్డి, నారోజు పరిపూర్ణచారి, ఐతగోని కృష్ణగౌడ్, కుమార్, ముడ్సు నిషాంత్, నల్ల శ్రీరాములు పాల్గొన్నారు.

మిర్యాలగూడలో స్వీట్లు తినిపించుకుంటున్న బీఆర్ఎస్ శ్రేణులు

గుర్రంపోడ్ : ప్రధాన రహదారిపై పటాకులు కాలుస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

## మిషన్ పరివర్తన్‌పై ప్రజల్లో అవగాహన కల్పించాలి

- జిల్లా క్రైం సమీక్షా సమావేశంలో ఎస్పీ శరత్‌చంద్ర పవార్

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ శరత్ చంద్ర పవార్

నీలగిరి, ఆగస్టు 27 : మిషన్ పరివర్తన్‌లో భాగంగా జిల్లాలోని యువతకు గంజాయి, మాదక ద్రవ్యాలు వాడకం వల్ల జరిగే నష్టాలపై ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహించి వారిని చైతన్యపర్చాలని ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. స్థానిక కార్యాలయంలో మంగళవారం జిల్లా క్రైమ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని పెండింగ్ కేసులన్నింటిని త్వరగా పరిష్కరిచాలన్నారు. కేసు విచారణ సమయంలో నాణ్యమైన సాక్ష్యాలను సేకరించాలన్నారు. ఫోక్సో, గ్రేవ్ కేసులకు సంబంధించి వేగంగా విచారణ పూర్తి చేసి కోర్టులో శిక్షలు పడేలా చూడాలన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు జాతీయ, రాష్ట్రీయ రహదారులపై బ్లాక్ స్పాట్స్ పరిశీలించిన ప్రమాదాలకు గల కారణాలు గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100లపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.సమావేశంలో అడిషనల్ ఎస్పీ రాములునాయక్, డీఎస్పీలు రమేశ్, శివరాంరెడ్డి, రాజశేఖర్ రాజు, గిరిబాబు, లక్ష్మీనారాయణ సీఐలు, ఎస్ఐలు తదితరులు ఉన్నారు.

## అర్హులైన ప్రతి రైతుకూ రుణమాఫీ : డీఏఓ

శాలిగౌరారం : అడ్లూర్‌లో రైతు వీరయ్య నుంచి వివరాలు సేకరిస్తున్న డీఏఓ శ్రావణ్‌కుమార్

శాలిగౌరారం ఆగస్టు 27 : అర్హులైన ప్రతి రైతుకు ప్రభుత్వ రుణ మాఫీ వర్తిస్తుందని, ఎవరూ అధైర్య పడొద్దని డీఏఓ శ్రవణ్‌కుమార్ అన్నారు. మండలంలోని అడ్లూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా పత్తి 5లక్షల 35వేల ఎకరాల్లో సాగు చేయగా 3 లక్షల 15వేల ఎకరాల్లో వరి పంటను సాగు చేశారని తెలిపారు. వ్యవసాయానికి అనుగుణంగా సరిపడా ఎరువులను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా మూడు విడతల్లో రుణమాఫీ చేయడం జరిగిందని, లక్షా 73వేల మంది రైతులకు రూ.1,433కోట్లు జమ చేసినట్లు వివరించారు. తిరిగి రుణాలను సైతం రైతులు పొందుతున్నారని తెలిపారు. నేటి నుంచి వ్యవసాయ అధికారులు ప్రతి రోజు రెండు గ్రామాలను ఎంపిక చేసుకొని రుణమాఫీ కాని రైతుల వివరాలను యాప్ ద్వారా సర్వే చేయనున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం గ్రామానికి చెందిన రైతు వీరయ్య తమకు రుణమాఫీ వర్తించలేదని అధికారికి మొరపెట్టుకున్నారు. ఏఓ సౌమ్యశృతి, ఏఈఓలు శ్రావణ్‌రెడ్డి, కీర్తి ఉన్నారు.

### నీటి కుంటలపై రైతులకు అవగాహన కల్పించాలి :డీఆర్డీఓ

ఎంపీడీఓ కార్యాలయంలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న పీడీ శేఖర్‌రెడ్డి

నాంపల్లి, ఆగస్టు 27 : నీటి కుంటలు ఏర్పాట చేసుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని డీఆర్‌డీఏ పీడీ శేఖర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో మంగళ వారం ఐకేపీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో కలిసి గంజాయి నిర్మూలించాలని ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయ భూముల్లో నీటి కుంటలు ఏర్పాటు చేయడం వల్ల భూగర్భ జలాలు వృద్ధి చెందుతాయన్నారు. రైతులు నీటి కుంటలతో నీటి నిల్వ ఉండడంతో వ్యవసాయ పనులకు ఉపయోగపడుతాయన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మేరి స్వర్ణకుమారి, ఎంపీఓ ఝాన్సీ, వినోద్ పాల్గొన్నారు.

### 565 హైవే బాధితులకు నష్టపరిహారం చెల్లించాలి

- చిన్నసూరారంలో బాధితుల రాస్తారోకో


రోడ్డు పై రాస్తారోకో నిర్వహిస్తున్న బాధితులు

నల్లగొండ రూరల్,ఆగస్టు 27:నకిరేకల్ –నాగార్జునసాగర్ నంబర్ 565 జాతీయ రహదారి బాధితులకు చెల్లించాల్సిన నష్టపరిహారం తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ చిన్నసూరారం గ్రామంలో గ్రామ బాధితులు పెద్ద ఎత్తున రాస్తారోకో నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో 38 మంది బాధితులకు సుమారుగా కోటి రూపాయాలు నష్టపరిహారం రావాల్సి ఉందని, ఎన్ని సార్లు అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఈ రాస్తారోకోలో పాల్గొన్న వారిలో గ్రామ మాజీ సర్పంచ్ నారగోని నరసింహ, సైదులు, యాదయ్య, పూలమ్మ, కూరగాయల మంగమ్మ, చెవిగోని వెంకన్న, తేళ్ల నాగయ్య, సైదులు, నారగోని యాదయ్య, నవీన్, చంద్రయ్య, వీరయ్య,శేఖర్‌రెడ్డి పాల్గొ న్నారు.

### ఎడమ కాల్వలో పడి వ్యక్తి గల్లంతు

- భార్య అస్థికలను కలుపుతుండగా ఘటన

హాలియా,ఆగస్టు 27: ప్రమాదవశాత్తు సాగర్ ఎడమ కాల్వలో పడి వ్యక్తి గల్లంతయ్యాడు. ఈ ఘటన హాలియాలో సోమవారం రాత్రి జరిగింది. ఎస్ఐ సతీశ్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దవూర మండలం కొత్తలూరు గ్రా మానికి చెందిన తరి ముత్తయ్య(59) భార్య చనిపోగా దినాలు ముగిశాయి. నిద్ర చేసి భార్య అస్థికలను కాల్వలో కలపడానికి వచ్చి ఈతకు దిగి మునిగి పోయాడు. వారి కుటుంబ సభ్యులు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది.

**మాజీ వార్డు సభ్యుడికి నివాళి**

నార్కట్‌పల్లి: మండలకేంద్రానికి చెందిన మాజీ వార్డు సభ్యుడు దుబ్బాక రాంమల్లేశ్ అనారోగ్యంతో మృతి చెందాడు. ఎమ్మెల్యే వేముల వీరేశం,మాజీ ఎమ్మె ల్యే చిరుమర్తి లింగయ్య మంగళవారం వేర్వేరుగా మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ని వాళులర్పించిన వారిలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, మాజీ ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి ఉన్నారు.

### లైన్‌వాడ అర్బన్ హెల్త్ సెంటర్ సిల్వర్ జూబ్లీ వేడుకలు

నీలగిరి, ఆగస్టు 27: నల్లగొండ పట్టణంలోని లైన్‌వాడ అర్బన్ హెల్త్ సెంటర్ సిల్వర్ జూబ్లీ వేడుక మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకుని వైద్యులను సన్మానించారు. అనంతరం సిబ్బందికి జ్ఞాపిక అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్లు విశ్వజ్యోతి, శ్రావ్య, మోహిని, మసీన, విజయ్‌కుమార్, సూపర్‌వైజర్ కిరణ్‌కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

### తూర్పుపల్లిలో నేడు మెగా వైద్య శిబిరం

దేవరకొండరూరల్, ఆగస్టు 27 : లయన్స్‌క్లబ్ ఆఫ్ దేవరకొండ,అంకూరి నర్సింహ ఆర్థిక సహకారంతో మండలంలోని తూర్పుపల్లి గ్రామ కమ్యూనిటీ హాల్‌లో బుధవారం మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్షుడు వస్కుల సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిబిరానికి హైదరాబాద్ యశోద హాస్పిటల్ మలక్‌పేట వైద్య బృందం ఆధ్వర్యంలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పరీక్షలు నిర్వహించి మందులు అందజేయనున్నట్లు తెలిపారు.

### పాఠశాలల్లో మెనూ పాటించాలి : ఎంపీడీఓ

శాలిగౌరారం, ఆగస్టు 27: మండలంలోని మాదారం గ్రామ పంచాయతీ కార్యాలయం, పాఠశాలను ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి మంగళ వారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో మధ్యాహ్నం భోజనం పరిశీలించి, విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం అందించాలని సూచించారు. కార్యదర్శి శివకుమార్ ఉన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్ : పన్నాలగూడెం క్యాంపు కార్యాలయంలో హాస్టల్ వార్డెన్లతో సమీక్ష నిర్వహిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్, ఆగస్టు 27 : హాస్టళ్ల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం వార్డెన్లను ఆదేశించారు. నియోజకవర్గ పరిధిలోని హాస్టల్ వార్డెన్లతో పట్టణంలోని పన్నాలగూడెం క్యాంపు కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. విద్యార్థుల హాజరు రిజిస్టరు, రికార్డులను పరిశీలించిన అనంతరం వారితో మాట్లాడారు. హాస్టల్‌లో ఉన్న సౌకర్యాల గురించి తెలుసుకున్నారు. హాస్టల్‌లో విద్యార్థుల సంఖ్య పెంచాలని, ప్రభుత్వం ద్వారా వచ్చే ప్రతి లబ్ధిని విద్యార్థులకు అందించాలని సూచించారు. సమావేశంలో హాస్టల్ వార్డెన్లు పి. గామయ్య, లక్ష్మీయాదమ్మ, సంజీవయ్య, ఎ.రాజు, సరిత పాల్గొన్నారు.

**సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత**

నకిరేకల్ పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డుకు చెందిన అనుముల పద్మకు సీఎం సహాయ నిధి కింద మంజూరైన రూ.2 లక్షల చెక్కును వారి కుటుంబ సభ్యులకు పన్నాల గూడెం క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే వేముల వీరేశం అందజేశారు.

- శాలిగౌరారం: పెర్కకొండారం గ్రామానికి చెందిన కాసర్ల వినోద ఇటీవల్లఅనారోగ్యంతో మృతి చెందింది. ఎమ్మెల్యే వేముల వీరేశం మంగళవారం గ్రామానికి చేరుకోని వినోద కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ధైర్యంగా ఉండాలని చెప్పారు. ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.

## తుమ్మడం పాఠశాల ఆకస్మిక తనిఖీ

నిడమనూరు :తుమ్మడంలో విద్యార్థిని చదువుతున్న తీరును పరిశీలిస్తున్న డీఈఓ భిక్షపతి

నిడమనూరు, ఆగస్టు 27 : మండలంలోని తుమ్మడం జడ్పీ ఉన్నత పాఠశాలను డీఈఓ బి.భిక్షపతి మంగళవారం తనిఖీ చేశారు. పాఠశాలలో బేస్ లైన్ పరీక్ష బోధన తీరును పరిశీలించి విద్యార్థులతో చదివించారు. పదో తరగతి లో ఆంగ్ల పాఠ్యాంశం బోధనం పై పలు సూచనలు చే శారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ బేస్ లైన్ టెస్ట్ కు సంబంధించి ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవతో ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలన్నారు. ఆయన వెంట హెచ్‌ఎం ఎల్.వెంకన్న, ఉపాధ్యాయులు ఎన్.సత్యనారాయణ, సైదిరెడ్డి, అనిల్ కుమార్, రవీందర్‌రెడ్డి, పద్మావతి తదితరులున్నారు.

- తిరుమలగిరి(సాగర్) : మండలంలోని కొంపల్లి, రాజవరం, నేతాపురం ప్రభుత్వ పాఠశాలలను డీఈఓ భిక్షపతి సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి ప్రతిరోజు మెనూ ప్రకారం తాజా కూరగాయలతో నాణ్యతతో కూడిన పోషకాహారాన్ని విద్యార్థులకు అందించాలన్నారు. అనంతరం విద్యార్థులను సబ్జెక్టుల్లో పలు ప్రశ్నలు అడిగి సమాధానాలను రాబట్టారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వెంకటేశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్, అరుణకుమారి, ఉపాధ్యాయులు నరేశ్, అరుణ, యాదగిరి పాల్గొన్నారు.

**విద్యార్థుల విద్యా సామర్థ్యాల పెంపునకు లిప్ : డీఈఓ**

రామగిరి : ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల అభ్యసన అభివృద్ధే లక్ష్యంగా విద్యార్థి విద్యా సామర్థ్యాల పెంపునకు 'లెర్నింగ్ ఇంప్రూమెంట్ ప్రోగ్రాం(లిప్) అమలు చేస్తున్నట్లు డీఈఓ భిక్షపతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర పాఠశాల విద్యా శాఖ ఆదేశానుసారం జిల్లాలోని ప్రభుత్వ, జడ్పీ మోడల్ స్కూల్స్, కేజీబీవీ కలిపి 270 పాఠశాలల్లో 6నుంచి 9వతరగతి విద్యార్థులకు 2024–25 విద్యా సంవత్సరంలో అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయా పాఠశాలల్లో బోధించే ఉపాధ్యాయులు ప్రత్యేక వార్షిక ప్రణాళిక తయారు చేసుకుని విద్యార్థులకు బోధించాలన్నారు.

### షరతులు లేకుండా రూ.2లక్షల రుణమాఫీ చేయాలని ఆందోళన

మిర్యాలగూడలో ఏఓకు వినతిపత్రం అందిస్తున్న సీపీఎం రైతు సంఘం నాయకులు

నల్లగొండ /రామగిరి, ఆగస్టు 27: రైతులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ప్రతి రైతుకు రూ.2లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం మద్దతు పలికి మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు లక్షల మాఫీ చేస్తామని ప్రకటించిన కాంగ్రెస్ ఆగస్టు15 గడువు పెట్టి ఇప్పటి వరకు సగం మందికి కూడా చేయలేదు అన్నారు. రేషన్ కార్డుతో పాటు ఇతర కారణాల వల్ల చాలా మంది రైతులకు రుణమాఫీ కాలేదన్నారు. అనంతరం రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉజ్జిని యాదగిరి రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. అనంతరం అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌కు వినతి పత్రం అందచేశారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎండీ మోయినొద్దిన్, గురజ రామచంద్రం, బంటు వెంకటేశ్వర్లు, పబ్బు వీరస్వామి, లొడంగి శ్రవణ్, బలుగూరి నర్సింహ, పల్లా దేవేందర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, శేఖర్, యాదయ్య పాల్గొన్నారు.

**అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలి**

మిర్యాలగూడ : కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఎలాంటి షరతులు రూ. 2 లక్ష రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ ఆధ్వర్యంలో మంగళవారంమిర్యాలగూడ రైతు వేదిక భవనం ఎదుట రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. అనంతరం సంఘం నాయకులు ఏఓకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు ,రవినాయక్, మల్లు గౌతంరెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, పోలెపల్లి గోవిందరెడ్డి, కోట్ల శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

- దామరచర్ల : రుణమాఫీ చేయాలని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఏఈఓ పార్వతికి మంగళవారం వినతిపత్రం అందజేశారు. రుణమాఫీ కోసం రైతులకు రేషన్‌కార్డులు, కట్ ఆఫ్‌డేట్ లాంటి కోర్రీలు పెట్టి ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి మాలోతు వినోద్‌నాయక్, నాయకులు పాపానాయక్, ఎర్ర నాయక్, దయానంద్, ఖాజామోయినుద్దీన్, విజయ్ ఉన్నారు.

## విద్యతోనే మహిళా సమానత్వం

- ఎంజీయూ అసిస్టెంట్ ప్రొఫెసర్లు కె.మాధురి, వై.ప్రశాంతి


డాక్టర్ కె.మాధురికి జ్ఞాపిక అందజేస్తున్న అధ్యాపకులు

రామగిరి, ఆగస్టు 27: విద్యతోనే సమానత్వం సాధ్యమవుతుందని ప్రతి అమ్మా యి తప్పనిసరిగా చదువుకోవాలని ఎంజీయూ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.మాధురి, డాక్టర్ వై.ప్రశాంతి సూచించారు. నల్లగొండలోని నాగార్జున ప్రభుత్వ కళాశాలలో మంగళవారం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా సమానత్వ దినోత్సవానికి వారు హాజరై మాట్లాడారు. మహిళా సమానత్వం ఇంటి నుంచే ప్రారంభం కావాలన్నారు. అనంతరం వారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎన్జీ అకడామిక్ కోఆర్డినేటర్ డాక్టర్ పరంగి రవికుమార్, భాగ్యలక్ష్మి, సభ్యులు శివరాణి, సరిత, స్రవంతి, జ్యోత్స్న పాల్గొన్నారు.

### దళితుల ఫిర్యాదుపై ఎస్ఐ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని ధర్నా

పెద్దవూర, ఆగస్టు 27: దళితుల ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఎస్ఐను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో ఎమ్మార్పీస్ , దళిత సంఘాల ఆధ్వర్యంలో మండలకేంద్రంలో ర్యాలీ, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ ఎస్ఐ వీరాబాబు దళితులు ఇచ్చిన ఫిర్యాదుల పై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ ఫిర్యాదు దారులను భయ భ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీస్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆడెపు నాగార్జున, కృష్ణరావు, బొంగరాల వెంకటేశ్వర్లు, చిలుముల దుర్గయ్య, మల్లేపల్లి నరేందర్, తరి పెద్ద నాగయ్య, దోరెపల్లి మల్లయ్య, కుక్కమూడి ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.